# అజ్రీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం

# కోవిడ్ -19 జీవనోపాధి సర్వే

## ఆంధ్ర ప్రదేశ్ (గ్రామీణ)

అజ్రీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయము మరియు "సమాలోచన" అనే ఒక NGO సంస్థ కలిసి కోవిడ్ -19 మూసివేత మూలంగా ఏర్పడిన నిరుద్యోగ సమస్య లు , జీవనోపాధి మరియు ప్రభుత్వ చర్యలు ఎంతమందికి అందినవో తెలుసుకోవడానికి 281 మంది తో ఒక ఫోన్ సర్వే నిర్వహించారు.

సర్వేలో పాల్గొన్నవారిని, ఎక్కువ ప్రదేశాలు మరియు వృత్తులకు ప్రాతినిధ్యం ఇవ్వటానికి purposive నమూనా పద్ధతి ద్వారా, ఎన్నుకోవడం జరిగింది. ఈ నమూనా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహించదు (నాట్ రెప్రెసెంటేటివ్ అఫ్ ది స్టేట్).

ఈ సర్వేలో పొందుపరచిన వివరాల సేకరణ 24-4-2020 నుండి 5-5-2020 వరకు జరిగింది. సర్వే ఫలితాల ఆధారంగా వెలువడిన రాష్ట్రస్థాయి పత్రాలలో ఇది ఒకటి. మరింత సమాచారం ఈ వెబ్ సైట్ లో దొరుకుతుంది *cse.azimpremjiuniversity.edu.in*

## సర్వే ముఖ్య ఫలితాలు

**58%**

లాక్ డౌన్ లో జీవనోపాధి కోల్పోయారు.

**52%**

కుటుంబాల వద్ద ఒక వారానికి సరిపడా నిత్యావసర వస్తువులు కొనటానికి సరిపడ డబ్బు కూడా లేదు.

**65%**

కుటుంబాల్లో లాక్ డౌన్ విధించక ముందుతో పోల్చితే ఆహార వినియోగం తక్కువగా ఉంది.

**97%**

బలహీన వర్గ కుటుంబాలకు రేషన్ అందుతుంది.

**43%**

బలహీన వర్గ కుటుంబాలకు నగదు సహాయం అందలేదు.

### ప్రకటించిన సహాయక చర్యలు

సర్వేలో పాల్గొన్నవారికి సహాయక చర్యల గురించిన సమాచారం SMS ద్వారా పంపబడినది.

**కేంద్ర ప్రభుత్వ పథకాలు**

* ఏప్రిల్ నుండి జూన్ వరకు ప్రతి PHH మరియు AAY కుటుంబానికి ప్రతి నెల తలకు 5 కిలోల చొప్పున బియ్యం, కుటుంబానికి 1 కిలో కందిపప్పు ఉచితంగా ఇవ్వబడుతుంది. ఇది మామూలుగా ప్రతి నెల ఇచ్చే రేషన్ కు అదనం.
* ఏప్రిల్ నుండి జూన్ వరకు మహిళా జన్ ధన్ ఖాతాల్లో ప్రతి నెల 500 రూపాయలు చెల్లింపు.
* పీఎం కిసాన్ మొదటి వాయిదా (2000 రూపాయలు) ఏపిల్ మొదటి వారంలో చెల్లింపు.

**రాష్ట్ర ప్రభుత్వ పథకాలు**

* ప్రిల్ నెలలో బియ్యం మరియు 1 కిలో కందిపప్పు ఉచితంగా పంపిణి చెయ్యబడుతుంది.
* ప్రతి బియ్యం కార్డు ఉన్న కుటుంబాలకి 1000 రూపాయలు ఇవ్వబడతాయి.
* పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు (పాలిచ్చే తల్లులకు) అంగన్వాడీ సహాయకుల ద్వారా రేషన్ ఇంటివద్దకు సరఫరా.
* వేరే జిల్లాలో ఉండి పోయిన వలస కార్మికులకు పౌర సరఫరా విభాగంవారు కార్మికుల రేషన్ కార్డుని బట్టి సరిపడా రేషన్ అందివ్వాలి.
* YSR కానుక కింద నమోదై వున్న పదవీ విరమణ చేసిన వారికీ పెన్షన్ ఇంటి వద్దే చెల్లించ బడుతుంది.
* వృద్ధాశమాలు, బాలల ఆశమాలు నడిపే సంస్థలకు ఆయా ఆశ్రమాల్లో ఉండే ఒక్కొక్కరికి తలకు 10 కిలోల బియ్యం, 1 కిలో కందిపప్పు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది.

*Source : covid19socialsecurity.wordpress.com/relief-measures*

## సూచనలు (సిఫార్సులు)

* ప్రజాపంపిణీ వ్యవస్థను అందరికీ అందే విధంగా విస్తరించి, పెంచిన రేషన్ కనీసం వచ్చే 6 నెలలపాటు అందించాలి.
* నెలకు కనీసం 7000 రూపాయల చొప్పున 2 నెలలపాటు నగదు బదిలీ చేయాలి.
* (MGNREGA ), పీఎం ఉజ్వల, PDS మరియు స్థానిక నమోదు జాబితా ఉపయోగించి నగదు బదిలీ ఎక్కువ మందికి అందేలా చూడాలి.
* పట్టణ పేదలపై ప్రభావం చూపించే పథకాలపై ఎక్కువ దృష్టి సారించాలి.
* మధ్యస్థ కాలంలో మంరేగా (MGNREGA) ను ఎక్కువమందికి వర్తింపచేయడం, పట్టణ పేదల ఉపాధి హామీ వంటి కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టటం, సర్వజన పాథమిక సేవలపై పెట్టుబడి పెట్టటం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయవలసిన అవసరం ఉంది.

# జీవనోపాధిపై ప్రభావం

ఈ సెక్షన్ పని మరియు ఆదాయం పై లాక్ డౌన్ పభావం గురించి వివరిస్తుంది. లాక్ డౌన్ అమలు తర్వాత పని మరియు ఆదాయం వివరాల్ని సేకరించాము. ఈ వివరాలను ఫిబవరి నెల వివరాలతో పోల్చి చూశాము.

చిత్రం 1: ఉపాధి కోల్పోయిన వారి సంఖ్య (వారు చేసే పనిని బట్టి) (%)




జీతానికి పని చేసే వారిలో 85 శాతం మంది ఉపాధి కోల్పోయారు.

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారిలో 59 శాతం ఉపాధి కోల్పోయారు.

బడుగు బలహీన కుటుంబాల్లో 63 శాతం ఉపాధి కోల్పోయారు.

పురుషుల కంటే (56%) స్త్రీలు ఎక్కువగా (63%) ఉపాధి కోల్పోయారు.

చిత్రం 2: ఉపాధి కోల్పోయిన కార్మికులు (పురుషులు vs స్త్రీలు) (%)



# కుటుంబాలపై ప్రభావం

ఈ సెక్షన్ ఆహార వినియోగం, పొదుపు, ఋణ లభ్యతపై లాక్ డౌన్ ప్రభావాన్ని వివరిస్తుంది.

చిత్రం: ముందుకంటే తక్కువ ఆహార లభ్యత ఉన్న కుటుంబాలు (%)

n = 269




76% బీసీ కుటుంబాలలో ఆహార వినియోగం తగ్గింది.

వలస కార్మికులపై లాక్ డౌన్ ప్రభావం అధికంగా ఉంది. 64% ఆహార వినియోగం తగ్గించుకోవలసి వచ్చింది.

36% తమ నిత్యావసరాల కొరకు అప్పు చేయవలసి వచ్చింది.

52% దగ్గర వారానికి కావలసిన నిత్యావసరాల వస్తువుల కొనుగోలుకు సరిపడా డబ్బు కూడా లేదు.

37% మందికి వేతనాలు పూర్తిగా లేక పాక్షికంగా రాలేదు.

చిత్రం 4: లాక్ డౌన్ సమయంలో కుటుంబాల ఆర్థిక స్థితి (%)

n = 269



# ఉపశమన చర్యల అందుబాటు

ఈ సెక్షన్ ప్రభుత్వం ప్రకటించిన ఉపశమన చర్యల అందుబాటు మరియు వాటి ప్రభావం గురించి అధ్యయనం చేసింది. ఆహార ధాన్యాల రేషన్ లభ్యత, లబ్ధిదారులకు నగదు పంపిణీ, బలహీన వర్గాలకు అందిన సహాయం గురించిన వివరాలు ఈ సెక్షన్ లో ఉన్నాయి.

చిత్రం 5: జన్ ధన్ ఖాతా నగదు బదిలీ పొందిన బలహీన వర్గ కుటుంబాలు (%)

n = 174




39% మందికి జన్ ధన్ ఖాతకు నగదు బదిలీ జరిగింది.

8% మందికి జన్ ధన్ ఖాతకు నగదు బదిలీ జరగలేదు.

53% మందికి జన్ ధన్ ఖాత లేదు.

97% మందికి రేషన్ అందింది.

చిత్రం 6: బలహీన వర్గ కుటుంబాలలో రేషన్ పొందినవారి శాతం (%)

n = 205



## సర్వే కవరేజ్

చిత్రం 7: ఫిబవరి నెలలో ఉపాధి కోల్పోయిన వారి శాతం (వారు చేసే పనిని బట్టి) (%)

n = 270




62% పురుషులు, 38% మహిళలు.

97% హిందువులు, 2% క్రైస్తవులు.

50% ఓబీసీ వర్గానికి చెందినవారు.

91% బలహీన వర్గానికి చెందినవారు (ఫిబవరి నెలలో 10000 రూపాయల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు)

## రాష్ట్రంలో జరుగుతున్న ఇతర సర్వేల ఫలితాలు

* CMIE వినియోగదారుల కుటుంబ పిరమిడ్ సర్వే పై చికాగో యూనివర్సిటీ విశ్లేషణ: కనీసం 70-80 శాతం కుటుంబాల ఆదాయం తగ్గింది. 40-60 శాతం కుటుంబాలలో 2 వారాలకు సరిపడా నిత్యావసర సరుకులు  ఉన్నాయి. 60-80 శాతం కుటుంబాలలో నెల రోజుల లోపల నిత్యావసర సరుకులు నిండుకుంటాయి.
* కోవిడ్ - 19 పభావంపై స్వాన్ అనే సంస్థ చేసిన అధ్యయనంలో అనేక ఇతర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది.

కోవిడ్ -19 పై దేశం మొత్తం లో జరిగిన అనేక సర్వేలు మరియు అధ్యయనాల వివరములు ఈ సైట్ లో ఉన్నాయి: *cse.azimpremjiuniversity.edu.in/covid19-analysis-of-impact-and-relief-measures/#other_surveys*